**ఉన్నదానికంటే పోగొట్టుకున్నదాన్ని ఎక్కువగా ఆశించడం మానవ సహజం! అది దొరికే అవకాశం లేకపోతే ప్రేమే పగగా మారుతుందేమో!**

లీలగా సముద్రం హోరు వినిపిస్తోంది—చేతికున్న బాగ్ బయటపెట్టి రూమ్ లాక్ చేశాడు శేఖర్. మెడమీద చెమట కర్చీఫ్‌తో అద్దుకుంటూ, బాగ్ చేతికి తీసుకున్నాడు. సన్నగా విజిలేస్తూ మెట్లు దిగాడు.




సాయంత్రం అయిదున్నర.... వైజాగ్‌లోని కృష్ణానగర్ ప్రాంతం. సాధారణంగా మెడికల్ రిప్రజెంటెటివ్‌లు ఆ సమయంలో బయటికి కదలటం ఆనవాయితీ (అది అబద్ధం అనండి ... డాక్టర్ల తీరుబాటు సమయం అనండి).

పదడుగులు నడవగానే "హలో" అనే పిలుపుతో శేఖర్ మూడ్ చెదిరిపోయింది. తలెత్తిన ఒక క్షణం మాట పెగల్లేదు. కొలీగ్ శ్యామ్‌సుందర్. పక్కన అందమైన అమ్మాయి. "వర్క్‌కేనా?" అన్న చప్పవకం ప్రశ్న వేశాడు. శేఖర్ "యాహ్" అనగలిగాడు. ఇహ విసిగించడం బాగోదని శ్యామ్ "ఈ అమ్మాయి మా కజిన్ సుందరి. డిగ్రీ ఎగ్జామ్స్ రాసి. సెలవలకి మా ఇంటి కొచ్చింది" అన్నాడు. "హలో! నైస్ టూ సీ యూ" అన్నాడు డిప్లొమేటిగ్గా శేఖర్. 'నమస్తే' అనింది చేతులు జోడించి. మళ్ళా అదేదో నరం మీద దెబ్బ తగిలినట్టు ప్రపంచం శూన్యమైపోయింది శేఖర్‌కి.

చిన్నగా తేరుకుని "దటీజ్ మై రూమ్. ఓసారి రండి వెళ్దాం. జస్ట్ ఫెవ్ మినిట్స్" అన్నాడు. శ్యామ్ "ఇప్పుడుకాదురా. తెలిసిన వాళ్ళింటి కెళ్తున్నాం— నెక్స్ట్ టైం" అన్నాడు. అమ్మాయి మౌనంగా చూసింది. చిన్న నవ్వుతో చిన్నగా కదిలి వెళ్ళారు.

'రిక్షా' అని చిన్నకేకతో శేఖర్ దూసుకుపోయాడు. తన మైమరుపుసు తిట్టుకుంటూ- డాక్టర్ రాజారావునూ తిట్టేస్తూ..

సాయంత్రం వర్క్ చేస్తున్నంతసేపు చెదురు చెదురుగా సుందరే మెదడులోకి వచ్చేసేది శేఖర్‌కి.... ఇదేమి ఖర్మ నాయనా! అని గట్టిగా నిట్టూర్చాడు.

రెండోసారి పూర్ణా మార్కెట్ దగ్గర 'హలో' అన్న కేకతో ప్రపంచం ఒక్క నిముషం ఆగి. మళ్ళీ మామూలుగా సాగిపోయింది. కేకకు కారణం శేఖర్‌కు.... శ్యామ్ సుందరీ కన్పించటం. రిక్షాలోంచి దాదాపు ఒక చిన్న ఫీట్‌తో బయటపడ్డాడు శేఖర్. 'శ్యామ్! ఎలావుంది వర్క్? 'హలో' అన్నాడు పక్కకు చూస్తూ. 'హలో' అంది చిన్నగా.... ఇంతలో శ్యామ్ హోరు— "బిజినెస్ సరిగ్గాలేదు గురూ! డిస్ట్రిబ్యూటర్ని మార్చేస్తున్నా. వెధవ బాలాజీ మెడికల్స్‌వారు లాభంలేదు. మా బాస్ మొన్నవొచ్చి తలకాయనొప్పి- వెళ్ళాడు" అని అల్లసాని పెద్దన అల్లిక జిగిబిగిలాగా పోతోంది.

రిక్షావాడికేక-'రండిసార్ పోదాం'అని.

"శ్యామ్! రేపు సాయంత్రం- నువ్వూ మీ సిస్టర్ రూమ్‌కి రావాలి మై బర్త్‌డే— మర్చిపోకూడదేం- ఏవండోయ్ మీకూను అదే రిపీట్-రాపోతే ఏదో ఒట్టు" ఇలా మోర్స్ టెలిగ్రాంలా చెప్పి దిగిన ఫీట్‌తో రిక్షాయెక్కి వెళ్ళిపోయాడు శేఖర్.

*  *  *

సుందరి "తమాషామూర్తి" అంది లోపలకి అనుకోబోయి గట్టిగా. శ్యామ్- "యెవరూ శేఖరేనా. అంతే వెధవ కంగారు ఎప్పుడూ. నీకు తెలీదుగానీ. బొమ్మలు బాగా వేస్తాడు. మిమిక్రీ మొదలెట్టాడంటే యిహ సరే నవ్వాపుకోటం నీ వల్ల కాదు. కథలు రాస్తాడు- పత్రికల్లో పడ్డాయి. కార్టూన్లు ఇంకో హాబీ— మళ్ళీ చెప్తాలే మిగతావన్నీ" అంటూ గబగబా మార్కెట్లోకి నడిచాడు.

"చూస్తే— అలా అనిపించదే" అనుకుంటూ సుందరి శ్యామ్‌ను అనుసరించింది.

శేఖర్ గుండెలు చాలా వేగంగా కొట్టుకుంటున్నాయి వస్తారో. రారో అని దూరంగా వాళ్ళను చూసి రూమ్‌లోకి గెంతి

ఒకసారి పుళ్ళీ పరీక్షించాడు రూమ్ని. ఎవ్విరి థింగ్ ఈజ్ యిన్ ప్లేస్. ఆష్ట్రే దాచేశాడు. తను వేసిన బొమ్మలు మూల కొకటి అమర్చాడు. గోడమీద Boney-m poster: ఇంకో నీగ్రో న్యూడ్ కేలండర్ జాగ్రత్తగా సర్దాడు. రండి....రండి అంటూ లోపలకి తీసు కొచ్చాడు.

మొదట కొత్తగా అన్పించినా సుందరి పెద్ద కళ్ళతో రూమునంతా పరికించింది. బొమ్మలు బాగానే వేశారు అనుకునింది. ముఖ్యంగా Drifting along thinking about you అనే పెయింటింగ్-నీలిరంగు సముద్రంలో ఒంటరిగా పడవ మీద ఒక మనిషి—


# మీ ఉద్యోగం-జీతంతో సుఖంగా జీవించవచ్చు. ఒంటరి జీవితం తరువాతైనా!

## అమర్ డిపాజిట్టు

"ఈ రోజు నా రెండవ జీతాన్ని అందుకున్నాను. నేను సర్వ స్వతంత్రుడిగా అనుభూతి చెందు తున్నాను. కాని ఖర్చు చేయడానికి ప్రలోభ పెట్టేవి ఎన్నో. కాన నేను జాగ్రత్త వహించాలి. వివాహమయ్యాక నా జీవితం ఇంత సులభ సాధ్యం కాదు, కాకపోవచ్చు"

ఇప్పుడు నేనేం చెయ్యాలి ?

మీ జీతం, మీ భార్యా ఇద్దరు పిల్లలను పోషించటానికి పరిమితమైనది. అవివాహితునిగా మీకు ఈ సొమ్ము అధికమేకదా? కాబట్టి ఇప్పటినుంచే సిండికేట్ బ్యాంకువారి అమర్ డిపాజిట్టు పధకంతో అధా చెయ్యటం ప్రారంభించండి.

ఈ రోజునుంచి 84 నెలలు, నెలకు రూ. 200/- ఆదాచేస్తే, 84 నెలల తరువాత మీవద్ద రూ. 24,314/-లు నిల్వ ఉంటుంది. ఆ తరువాత 86-వ నెలనుంచి జీవితాంతం సిండికేట్ బ్యాంకు మీకు నెలకు రూ. 200/- ఇస్తుంది.

ఒకవేళ మీరు 120 నెలలు ఆదాచేస్తే జీవితాంతం మీ నెలసరి ఆదాయం రూ. 339/- మీ అసలు మొత్తం రూ. 41,114/- లు అవుతుంది.

ఇది ఉద్యోగినులకు అనువైన పధకము. పిల్లల చదువు సంధ్యలకు, వృద్ధాప్య భత్యానికి ఒక మార్గం.

మీ జీవిత సహచరి సిండికేట్ బ్యాంకు. మీ దగ్గరిలో ఉన్న మా బ్రాంచిని సంప్రదించండి.



సిండికేట్ బ్యాంక్
ప్రజల శ్రేయస్సు కోరే బ్యాంకు.

maa(S) SB 87 TEL



తెలిసిన వస్తువుల తెలియని విషయాలు



## తారల ఫోటోలు

శ్రీదేవి.. జయసుధ.. జయప్రద.. జయమాలిని. సుజాత.. మాధవి.. ప్రభ.. కవిత.. ఏయన్నార్. ఎన్టీఆర్.. శోభన్‌బాబు.. కృష్ణ.. కృష్ణంరాజు, మోహన్‌బాబు.. కమలహాసన్.. చిరంజీవి.!
వీరిలో ఎవరి ఫోటో కావాలన్నా ఫోటోకి 3 రూ॥లు. ఎం.ఓ. చేయాలి....! ఫోటోతో పాటు సినీతారల అడ్రసులున్న పుస్తకం కూడా పంపబడును!

ఎవరి ఫోటో కావాలో వ్రాయడం మరువకండి!

**వై.కె.మూర్తి.**



## గల్ఫ్ దేశాలలో ఉద్యోగావకాశాలు

మిడిల్ ఈస్ట్ దేశాలలో డైరెక్టు ఉద్యోగాలు పొందేందుకు ఉచిత సాహిత్యం. మరియు గైడెన్స్ కొరకు వ్రాయండి. స్వంత చిరునామా కలిగిన స్టాంపు అంటించిన కవరు పంపండి.

Globe Service Information Centre (Regd.) (AV-5)
WZ-69, Nangli Jalib
New Delhi-110058.


ప్లేట్లో తరిగిన ఆపిల్ ముక్కలూ, చిన్న ద్రాక్షలూ వేసి తీసుకొచ్చాడు శేఖర్. మాటలు మొదలయ్యాయి. శేఖర్ విజృంభించి తన మిమిక్రీ omen లో Carl Bupenhagen లాగా రాపు గొంతుతో. గ్రెగరి పెక్‌లా గొంతు మార్చి "కాలే! అయ్ లవ్ యూ" అనటం సుందరిని దిగ్భ్రాంతురాల్ని చేశాయి. టైము అసలు తెలియలేదు.

వెళ్ళేటపుడు శేఖర్ ఇచ్చిన 'Drifting along' బొమ్మ చేతిలో పట్టుకుని మెట్లు దిగింది సుందరి.

*　　*　　*

చెల్లెలో శేఖర్ అంటే ఏర్పడిన ఇషం గమనించి శ్యామ్ 'సుందరీ— శేఖర్తో మాట్లాడతాను' అన్నాడు. సుందరి ఆదో మోస్తరుగా నవ్వింది. సాయంత్రం శ్యామ్ రాకకి ఆదుర్దాగా ఎదురుచూస్తూ కూర్చుంది. ఎనిమిదిగంటలకి ఇల్లుచేరాడు భోంచేసి. 'తనకి చాలా బర్డెన్సున్నాయంటన్మ. ముందర ఫామిలీనంతా Settle చెయ్యందె పెళ్ళిమాట లేదన్నాడు. నువ్వంటే యిష్టమే అతనికీ అనీ, యింకో రెండేళ్ళవరకూ లాభంలేదు" అన్నాడు తాపీగా.

*　　*　　*

ఆర్నెల్లలోగానే సుందరికి పెళ్ళవటం-రాజమండ్రికి వెళ్ళి స్థిరపడటం జరిగింది. భర్త పేపర్ మిల్స్‌లో యింజనీరు. ప్రశాంతంగా గడుస్తోంది జీవితం. రెండేళ్ళు గడిచాయి.

పక్కింట్లో ఎవరో చేరారని చెప్తే యెవరొచ్చారో అనుకుంది సుందరి. రెండు రిక్షాలు వాకిట్లో ఆగటం. సామానంతా మేడమీదికి చేరవేయటం కన్పిస్తూనేవుంది. ఆడవాళ్ళు యెవరూ లేరు అనుకుంది. మేడ మీద బట్ట లారెయ్యటానికి వెళ్ళినపుడు పక్క మేడమీద రూంలో యెవరో తిరగటం కన్పించింది.

వేసవికాలం సుందరికీ, సుబ్రహ్మణ్యానికీ మేడపైన పడుకోవటం అలవాటు. గోదావరి గాలి చల్లగా తగుల్తూంటే ఆ రోజు భర్త భుజం మీద తల పెట్టుకుని పడుకున్న సుందరికి పక్కఇంట కిటికీలో అస్పష్టంగాఓఆకారం కన్పించింది. నెమ్మదిగా కదిలి పక్కకి జరిగింది ఆ ఆకారం. సిగ్గేసిందిసుందరికి. అంటే అతను ఇందాకట్నుంచీ జరుగుతున్నదంతా.... అలాగే నిద్రపట్టింది.

ఉదయాన్నె దుప్పటి మడుస్తూ అనుకోకుండా తల తిప్పింది అటువైపు. నమ్మలేనట్లుగా మళ్ళీ చూసింది.... అతనే!

శేఖర్‌కి పొద్దునే నాలుగువందలనలభై వోల్టుల షాక్ తగిలింది. సుందరీ వాళ్ళ




పక్కింట్లోకే తను రావటం. మర్చిపోయాననుకున్న పరిచయం మళ్ళీ తగలటం.

సుందరి మొహంలోకి వెచ్చగా ఆవిరి వొచ్చింది. అంతగా యిష్టపడ్డా తనని చేసుకోని ఈ వ్యక్తి యిన్నాళ్ళకి మళ్ళీ కలవటం జరిగింది.

*　　*　　*

రాత్రిపూటనిద్రేకరువయింది శేఖర్‌కి. కిటికీ తలుపులువేసి పడుకున్నా వాళ్ళిద్దరూ కళ్ళల్లో కన్పిస్తున్నారు. అతని చోట్లో తనుండాల్సింగసలు-ఆ రోజు ధర్మపన్నాలు వల్లించాడు! దానికి ఫలితంగా ఈ శిక్ష. తను చూస్తున్నాడని తెలిసే సుందరీ అతన్ని మేడపైకే తీసుకురావటం ఇదంతాచూస్తే కావాలని చేస్తోంది.

శేఖర్ పడుతున్న బాధ అర్థమయ్యేకొద్దీ సుందరికి ఆనందం ఎక్కువయింది. భర్తని రాత్రి విపరీతంగా ముద్దు చేసేది.

ఓ రోజు ఉదయం బట్టలారెయ్యటాని కెళ్ళినపుడు చూసింది. అతని కిటికీ తలుపుకున్న చిన్న అట్టముక్క- "ప్లీజ్! లీవ్ మీ ఎలోన్" అని రాసుంది. చేతిలో బక్కెట్టు వేపు చూసుకుంది ఓ సారి.

రాత్రి తలుపు తెరిచిన శేఖర్‌కి నీళ్ళు కనిపించాయి. కిటికీ తెరిస్తే "ఎలోన్" అన్న అక్షరాలుమాత్రం మిగిలున్న అట్టముక్క కనిపించింది. "ప్లీజ్ లీవ్ మీ" మాత్రం నీళ్ళ చారల్తో అస్పష్టంగా తయారయింది.

రెండ్రోజుల తర్వాత పక్కింటి మేడ మీద రూము ఖాళీగా కన్పించింది సుందరికి. రాత్రి సుబ్రహ్మణ్యం అన్నాడు. "రియల్లీ గుడ్ ఫెలో! పాపం యెందుకో బాగా కృంగి పోయేడుగానీ. మీ శ్యాం ఫ్రెండేనట- వెళ్తూ వాకిట్లో పలకరించాడు. ఇన్నీసుపేటలో యిల్లు దొరికిందట-వెళ్ళిపోయేడు అతనికి తెలీదు శేఖర్ పడ్డహింస.

ఎందుకో సుందరికి వొక్కసారిగా ఏడుపొచ్చింది. ●